# మతతత్వ బీజేపీకి కుత్బుల్లాపూర్‌లో ఆదరణ లేదు

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

దుండిగల్,అక్టోబర్ 25: మతతత్వ బీజేపీ కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఆదరణలేదని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నాడు. నియోజకవర్గం పరిధిలోని ప్రజలందరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతూ బుధవారం ఆయన సుభాశ్‌నగర్ డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎంఎస్ వాసు, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు గుబ్బల లక్ష్మినారాయణను అపురూపకాలనీ, ఎస్ఆర్ నాయక్‌నగర్‌లోని వారి నివాసంలో ఎమ్మెల్యే వివేకానంద్ కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో చేరాల్సిందిగా ఎంఎస్ వాసు బృందాన్ని ఆహ్వానించారు. ఇందుకు వాసు అతని అనుచరులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరేందుకు సానూకూలంగా స్పందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ అభివృద్ధిలో ప్రతిఒక్కరి భాగస్వామ్యం అవసరమని, అభివృద్ధిని కాంక్షించే వారు బీఆర్ఎస్ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ఆడబాల వెంకటరత్నం, అసెంబ్లీ సోషల్‌మీడియా కో-కన్వీనర్ ఎస్,కే.అనోక్, డివిజన్ ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షులుఎండీ.అజీజ్, క్రిష్టియన్ మైనార్టీ వైస్‌ప్రెసిడెంట్ దారేళ్ల రవి, నేతలు చంద్రశేఖర్, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన



చిన్నారులతో లలితరమేశ్

దుండిగల్,అక్టోబర్ 25: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, శ్రీకనకదుర్గా ఆలయప్రాంగణంలో శ్రీకృతి కూచిపూడీ అకాడమికి చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యప్రదర్శణ ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. దేవి శరన్నవ రాత్రి వేడుకల ముగింపును పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన నృత్యప్రదర్శణలో చిన్నారులు తమ అభినయ కౌశల్యంతో కట్టిపడేశారు. దీంతో కార్యక్రమాన్ని వీక్షించిన వారంతా చిన్నారులను అభినందించారు. నృత్య ప్రదర్శనలో చిన్నారులతో పాటు వారి గురువు లలితరమేశ్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తాం..

### ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్



వెంకటాపురం డివిజన్, భూదేవినగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

మల్కాజిగిరి, అక్టోబర్ 25: ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు అందజేస్తామని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. బుధవారం వెంకటాపురం డివిజన్, భూదేవి నగర్‌లో నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంబీసీ చైర్మన్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితా కిశోర్, అనిల్‌కిశోర్, శ్రీనివాస్, ఆశారాణి, సత్యనారాయణ, అమృత, సంతోష్, మోసిన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

It is hereby informed to the General Public that I, Sri.Harshavardhana Prasad S/o Late Nageshwara Rao R/o. H.No.7-10-43/ 3, Old Gajuwaka, Visakapatnam, A.P. 530026 have instituted a suit with O.S.No. 466 of 2022 on the file of the Hon'ble I Addl.Junior Civil Judge at: Medchal against Salochana Agarwal and V.K.Agarwal through G.P.A. Holder Mujahid Khan S/o. Mustafa Khan, Aged about 50 years Occ: Business R/o. 10-5-310/ 3 , Ahmed Nagar, Masabtank, Hyderabad, for only to prosecute the case before the Hon'ble Court. That due to acts of Mujahid Khan I have lost trust and faith on him and I have caused notice to him through Regd. Post informing that I have revoked the G.P.A. dt: 16-02-2022 and the said Notices was sent to Mujahid Khan to his both known address and it was categorically informed to Mujahid Khan that the G.P.A. which was issued to him to prosecute the case has been revoked and hence he cannot continue as G.P.A.Holder to me and I am intended to prosecute my case personally and it is also informed to the General Public not to deal anything with Mujahid Khan in respect of land in Sy.No. 33/8, 33/9 and 33/10 total admeasuring Acrs. 15-00 guntas Situated at Jeedimetla Village, Medchal-Malkajgiri District.
Therefore, it is cautioned to General Public at large that not to deal with Mujahid Khan in respect of above said property and if any person or persons proceeds for which I am not held liable or responsible and for which they will be held sole responsible for all costs and consequences.

**Sd/- Prabhavathi, Advocate**
Sri Harshavardhana Prasad
S/o. Late Nageshwara Rao
R/o. H.No.7-10-43/3, Old Gajuwaka,
Visakapatnam, A.P

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST AT MEDCHAL**
**O.S.No. 397 of 2023**
Between:
Smt. Anila Pulickan,
Rep.by her GPA Holder KOTTOLY KEVIN DEVIS
..Plaintiffs
AND
The Tahasildar, Quthbullapur Mandal, Medchal- Malkajgiri Dist. & Others
...Defendants
To,
The Tahasildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist
All Concerned
Please take notice that the above O.S.No. 397 of 2023 is filed by the plaintiffs against the defendants to declare them as legal heirs of late John Kottely against the defendants and the said suit is posted on 08-11-2023 for your appearance, therefore you are hereby called upon to appear either in person or through an advocate in the above suit before the above said court on 08-11-2023 at 10.30 AM failing which the case will be decided on merits in your absence.
//by order of the Hon'ble court//

**Sd/- Gundeti Sreelatha**
Advocate
Off: Bar Association, Kukatpally Court Complex, IDA Prashanthnagar, Kukatpally, Hyderbad-500072
Ph: 9703816221

## పోలింగ్‌బూత్‌లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి



పోలింగ్‌బూత్‌లను పరిశీలిస్తున్న నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సైదులు తదితరులు

దుండిగల్, అక్టోబర్ 25: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు పోలింగ్‌బూత్‌లను బుధవారం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ఉన్న పరిస్థితులను పరిశీలించడంతో పాటు ప్రతి కేంద్రంలో నీటివసతి, ర్యాంపు, కరెంట్, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు ఉన్నాయా..? అనే అంశాలపై ఆరా తీసారు. అదేవిధంగా పోలింగ్ సిబ్బంది కావాలసిన వసతులను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే సాదారణ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అన్నిచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ సెక్టార్ అధికారులు, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

## విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన నేతలు



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన నేతలు

దుండిగల్,అక్టోబర్ 25: ప్రభుత్వ విప్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పాటు మహిళాసంఘాల నేతలు,సంక్షేమసంఘాలు,యువజన సంఘాల నేతలు, ప్రజలు బుదవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. కొందరు తమ బస్తీలు/కాలనీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రాలు అందజేయగా, మరికొందరు ఎమ్మెల్సీ రాజుకు దసరాపండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్ నేత గోపాల్‌రెడ్డిని కలిసిన నిజాంపేట్ డివిజన్ నాయకులు



గోపాల్‌రెడ్డిని కలిసిన నిజాంపేట్ కార్పొరేషన్ 10వ డివిజన్ బీఆర్ఎస్ నేతలు

దుండిగల్,అక్టోబర్ 25: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డిని కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన ప్రజలు, సంక్షేమసంఘాల నేతలు బుధవారం హిల్‌కౌంటీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్‌ల లోని సమస్యలను పరిష్కరించాలని కోరడంతో పాటు ఆయనకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.గోపాల్‌రెడ్డిని కలిసిన వారిలో 10వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నగేశ్, ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు ఆశిమల్లేశ్, ఎల్లయ్య, యాదయ్య ఉన్నారు.

## ఎస్ఎంఈసీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



పట్టాలు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

కుత్బుల్లాపూర్, అక్టోబర్25: దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో 2019-2023 విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, డైరెక్టర్ జి.చంద్రశేఖర్ యాదవ్, జి. జైకిసన్‌యాదవ్, జి.రాజశేఖర్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.చంద్రశేఖర్‌పాత్రలతో పాటు అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు పట్టాలన అందించారు. ఈ సందర్భంగా వరంగల్ నీట్ సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ హెడ్ కెవి కాదంబరి, ఫ్రొఫెసర్ అశోక్ హాజరయ్యారు.

## నేడు విద్యుత్ మరమ్మతులు

కుత్బుల్లాపూర్,అక్టోబర్25: కొంపల్లి సబ్‌స్టేషన్ పరిధి 33/11కేవీ కొంపల్లి ఎస్ఎస్ లైన్ మరమ్మతుల కోసం నేడు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 వరకు కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వినాయక్‌రాథోడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 33కేవీ పేట్ బషీరాబాద్ ఫీడర్ నుంచి 132/33కేవీ కండ్లకోయ ఎస్ఎస్‌లైన్ పరిధిలోని కరెంటు సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

## మిస్ ఆంధ్రప్రదేశ్ రన్నరప్‌గా మల్లిక శ్వేతశర్మ



కుత్బుల్లాపూర్,అక్టోబర్25: బీఎన్ఆర్ గోల్డ్ అండ్ డైమెండ్స్ సమర్పణ ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ యువతుల అందాల పోటీలలో పాల్గొని టాప్‌త్రీ విజేతలలో ఒకరుగా కుత్బుల్లాపూర్ చింతల్ ప్రసూననగర్ ప్రాంతానికి చెందిన చెట్లపల్లి మల్లిక శ్వేత నిలిచారు. ఈ నెల 18న ఆంధ్రప్రదేశ్ విజయవాడ హోటల్ హయత్ ప్లేస్‌లో డైరెక్టర్ సత్తీష్ అడ్డాల పర్యవేక్షణలో జరిగిన ఈ అందాల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మల్లికా శ్వేత విజేతగా నిలిచినందుకు క్రౌన్‌విన్నర్ ట్యాగ్స్‌తో పాటు బహుమతిని అందుకున్నారు. తన గెలుపు వెనుక తన తల్లిదండ్రులు గీతశర్మ సూర్యనారాయణశర్మ, సోదరుడు ప్రణయ్‌తేజ ప్రోత్సాహకం ఉందని, ఇదేస్ఫూర్తితో మరింత ముందుకు వెళ్తానని మల్లిక శ్వేత తెలిపారు.

## నేటి నుంచి అండర్ -13 బ్యాడ్మింటన్ పోటీలు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 25 : యోనెక్స్ సన్‌రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ అండర్- 13 ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ పోటీలు గురువారం నుంచి 31 వరకు జరగనున్నాయని రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కారెడ్ల శ్రీనివాస్ రావు, జాయింట్ సెక్రటరి ఈవెంట్స్ అండ్ ప్రొటోకాల్ బ్యాట్ యూవీఎన్ బాబు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కోశాధికారి కె.వంశీధర్ పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ గచ్చిబౌలిలోని కొటక్ పుల్లెల గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీ లకు ఎల్ వి. సుబ్రమణ్యం, ఇండియా బ్యాడ్మిం టన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్ ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించను న్నట్లు వారు ఓ ప్రకటనలో తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం..మందుల పంపిణీ

నేరేడ్‌మెట్, అక్టోబర్ 24: ఉచిత వైద్య పరీక్షలకు విశేష స్పందన వచ్చింది. బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్ ఆర్కేపురంలో మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్రి అరుంధతి దవాఖాన నిర్వహించిన ఉచిత శిబిరానికి సుమారు 200మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

మల్కాజిగిరి, అక్టోబర్ 25: మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ అరుంధతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గురువారం మచ్చ బొల్లారం డివిజన్, అంబేద్కర్‌నగర్‌లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేయనున్నారు.